నేటి దినపత్రిక

# సూర్య

18వ

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా

కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,5 ఏప్రిల్ 2025




## బీసీ స్వయం ఉపాధి యూనిట్ల

# మంజూరుకు బ్యాంకర్లు కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లాలో వెనకబడిన తరగతుల వర్గాలకు స్వయంఉపాధి యూనిట్ల మంజూరుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. జిల్లా వెనుకబడినతరగతులు సేవాసంస్థద్వారా బీసీ, ఈడబ్ల్యుఎస్ ,కాపు కార్పొరేషన్ల కింద రుణాలు మంజూరుపై శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. బీసీ కార్పొరేషన్, జిల్లా పరిషత్, బ్యాంకు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.వెనకబడిన తరగతుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా స్వయం ఉపాధి పథకాల మంజూరుకు బ్యాంకర్లు చేపట్టవలసిన చర్యలపై జిల్లాకలెక్టర్.. అధికారుల తో కలిసి చర్చించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్‌ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్ల

- తరువాయి 2లో..

## పిఠాపురం అభివృద్ధిపై

# ప్రత్యేక దృష్టి ఉంటుంది

- జగ్గయ్య చెరువు కాలనీ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం
- జగ్గయ్య చెరువు కాలనీ మహిళలతో ముఖాముఖిలో శాసన మండలి సభ్యులు నాగబాబు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎప్పటికీ ప్రత్యేక దృష్టి ఉంటుందని శాసనమండలిసభ్యులు కొణిదెలనాగబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజలకు ఏచిన్నసమస్య వచ్చినాతక్షణం స్పందించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని,అలాంటిది తన సొంత నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్య రానివ్వరు.. సమస్య ఉందీ అంటే పరిష్కారం అయ్యే వరకు వదిలిపెట్టరని స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం పిఠాపురం పట్టణ పరిధిలోని జగ్గయ్య చెరువు కాలనీలో మహిళలతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రెయినేజీ, తాగునీరు, రోడ్డు సౌకర్యాలు లేక ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నట్టు ఆప్రాంతవాసులు వివరించారు.గతంలో రోడ్లు వేయకుండా కూడా వేసినట్టు బిల్లులు తీసుకున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఈసందర్భంగా నాగబాబు మాట్లాడుతూ... "సమస్యలు చెప్పడం ప్రజల హక్కు.. ప్రజాప్రతినిధులుగా వాటిని పరిష్కరించడం మా బాధ్యత. పిఠాపురం నియోజకవర్గానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయన దృష్టికి వచ్చిన ఎవరెవరో సమస్యలు పరిష్కరిస్తారు. జగ్గయ్య చెరువు కాలనీవాసుల సమస్యలు కూడా ఆయన దృష్టికి వచ్చాయి. మీరు చెప్పిన సమస్యలన్నింటికీ త్వరలోనే పరిష్కారం చూపుతాం" అన్నారు. పవన్ కళ్యాణ్ ప్రతినిధులుగా వచ్చాం.. ప్రజలు సంతోషించేలా సౌకర్యాలు కల్పిస్తామని పిడుగు హరిప్రసాద్ శాసన మండలిలో ప్రభుత్వ విప్ శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ..పవన్ కళ్యాణ్ ప్రతినిధులుగా జగ్గయ్య చెరువు కాలనీవాసుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చాం. మీ సమస్యలపై అధ్యయనంచేసి ఒకనివేదిక సమర్పించమని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. త్వరలో ఒక అధికారబృందాన్ని ఈప్రాంతానికి పంపి సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తాం. తక్షణం

- తరువాయి 2లో..



## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక

# సదుపాయాలు కల్పించాలి

**- నివేదికలు సమర్పించాలని ఐటీడీఏ పీవో ఆదేశం**

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు సంబంధించి నివేదికలు తయారుచేసి సమర్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, ఏజెన్సీ డిఇఓ, మండల విద్యా శాఖ అధికారులు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కన్వీనర్లు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి అన్ని పాఠశాలలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ రంపచోడవరం ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, జిల్లా పరిషత్ పాఠశాలల్లో, జిపిఎస్ పాఠశాలల్లో, మండల పరిషత్ పాఠశాలల్లో, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు

- తరువాయి 2లో..

## అట్టహాసంగా ప్రారంభం అయిన

# అమరావతి చిత్రకళ ప్రదర్శన

- విద్యార్థులను చేయి చేయి కలిపిన ఉత్సాహం నింపిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మంత్రి దుర్గేష్
- రాష్ట్రంలో కళలకు, కళాకారులకి పూర్వ వైభవం
- ఇంత పెద్ద స్థాయిలో అమరావతి చిత్ర కళా ప్రదర్శనల్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు
- ముఖ్యమంత్రి గీసిన చిత్రాన్ని రూ.1,01,116కు కొనుగోలు చేసిన డిప్యూటీ స్పీకర్
- డిప్యూటీ స్పీకర్ కె. రఘు రామకృష్ణంరాజు
- పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- స్టాల్స్‌ను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయక్వంలో కళకు పూర్వ వైభవం వస్తుందన్న విశ్వాసం ఈవేడుకల నిర్వహిం చడం ద్వారా తేటతెల్లం అయిందని సాజన్ సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు,రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల శుక్ర వారం స్థానిక సెంట్రల్ జైలు ప్రధానరహదారి మార్గంలో ఏర్పాటుచేసిన అమరావతి చిత్రకళ ప్రదర్శనను అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భం ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు మాట్లాడుతూ, చిత్ర కళా ప్రదర్శనల్ని వీక్షించేందుకు వొచ్చిన ఇక్కడ అందరూ నవ్వుతూనేవున్నరు. రాష్ట్రం లో కళలకి, కళాకారులకి పూర్వ వైభవం ఖచ్చితంగా వస్తుందని పేర్కొన్నారు. కళలకి పుట్టినిల్లు అయిన రాజమహేంద్రవరంలో

- తరువాయి 2లో..

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు





- ఇరిగేషన్ స్థలాలలో కనుమరుగవుతున్న చెట్లు
- ప్రోత్సహిస్తున్న అధికారులు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించేదుకు ప్రభుత్వం లక్షలు వెచ్చించి చెట్లు నాటుతుంటే కొంతమంది దుండగులు సిబ్బందికి డబ్బులు ఆశచూపి చెట్లను నరికి తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఏ అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవు.లొల్లలాకులు, ముక్తేశ్వరం, గన్నవరం, అమలాపురం కాలవగట్లపై మరియు ఇరిగేషన్ మిగులు భూములలో వందలాది చెట్లు ఉన్నాయి.బొబ్బర్లంక నుండిఈరహదారిలో ప్రయాణించే వాహనచోదకులు ఎండ నుండి ఉపశమనం పొందేందుకు చెట్ల కింద సేదతీరుతారు.లొల్ల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇరిగేషన్ సిబ్బందికి ఆశ చూపి చెట్లను నరికి ఇటుక బట్టిలకు తరలించి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నాడు. దీంతో లొల్ల లాకులు పరిధిలోగల వందలాది చెట్లు కనుమరుగవుతున్నాయి.ఈవ్యక్తికి నరికిన

- తరువాయి 2లో..

# మురారిలో పండగ వాతావరణంలో పల్లె పండుగ

**– కోటి యాభై లక్షల రూపాయలతో నిర్మించిన మెయిన్ రోడ్డు సిమెంట్ రోడ్డు సిసి డ్రైన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం మురారి గ్రామంలో కూటమి ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై కోటి యాభై లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు సిసి డ్రైన్లు ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్, కందుల కొండయ్య దొర విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం తమ స్కూల్ కి రోడ్డు వేయించినందుకు ఎమ్మెల్యే నెహ్రూకు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు థాంక్యూ ఎమ్మెల్యే సార్ అనే పే కార్డులతో ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ అధికారులందరినీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలల కాలంలోనే 25 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో మొదటి విడతగా మిగిలి ఉన్న సిమెంట్ రోడ్డు వేయడం జరిగిందని అదేవిధంగా నియోజకవర్గం లోని బీటీ రోడ్లు కూడా నిర్మాణం జరుగుతున్నాయని రెండో సంవత్సరంలో సిమెంట్ డ్రైన్లు నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం గండేపల్లి, మల్లేపల్లి గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కుంచె రాజా, కందుల చిట్టిబాబు, అడబాల భాస్కరరావు, జాస్తి వసంత్, సుంకవిల్లిరాజు, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవిల్లి రమేష్, వెంపాటి రాజు, ఇప్పర్ల సురేష్, కురుకూరి చౌదరి,పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్, జే ఇనారాయణమూర్తి, మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి, ఎమ్మార్వో, ఎస్సై శివ నాగబాబు, అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

మొదటిపేజీ తరువాయి

చెట్లను లోడింగ్ చేసేందుకు ఇరిగేషన్ స్థలాన్ని అధికారులు సమకూర్చారు. బొబ్బర్లంక నుండి మండల పరిధిలో ఇరిగేషన్ పంట కాలవ వెంబడి ఏ చెట్టు కనపడిన క్షణాల్లో మాయం చేసేస్తాడు. ఇదేమిటని ప్రశ్నిస్తే నాకు అధికారుల అండదండలు ఉన్నాయి, మీరు ఏం చేస్తారంటూ నోటికి వచ్చినట్లు దురుసుగా ప్రవర్తిస్తాడు. ఇంత జరుగుతున్న ఏ ఒక్క అధికారి పట్టించుకున్న పాపాన పోలేదు. ఇక్కడ ఫల సాయం ఇచ్చే చెట్లతోపాటు టేకు చెట్లు కూడా అధిక సంఖ్యలో ఉన్నాయి. ఈ చెట్లకు అధికారులు లెక్కలు చూపిస్తున్నారు తప్ప క్షేత్ర స్థాయిలో చెట్లు కనపడవు. కొబ్బరి, మామిడి, పనస, చింత చెట్ల ద్వారా వచ్చే ఫల సాయం కూడా ఎక్కడికి పోతుందో తెలీదు ఇది ఇలా ఉండగా వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల రద్దీ పెరగడంతో చెట్ల కింద సేద తీరుతారు. శనివారం వచ్చిందంటే ట్రాఫిక్ సమస్య తలెత్తి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.వీరికి ఇరిగేషన్ అధికారుల అండదండలు పుష్కలంగాఉన్నాయి. ఎవరైనా రైతులు వెళ్లి చెట్లు నరికేస్తున్నారని చెప్పుతుంటే అది మాది కాదు, డ్రైనేజీ వారిదిఅని చెప్పి తప్పించుకుంటున్నారు. లొల్ల లాకులను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. గతంలో ఇక్కడ సినిమా షూటింగ్‌తో ఎప్పుడూ లాకుల ప్రదేశం కనువిందుగా ఉండేది. చెట్లు కనుమరుగవడంతో కళాహీనంగా తయారైంది. ఇప్పటికైనా జిల్లా ఇరిగేషన్ ఉన్నత అధికారులు కలుగజేసుకుని చెట్లను కనుమరుగవ కుండా కాపాడి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చెట్లను కనుమరుగు చేస్తున్న, అమ్మకాలు సాగిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్లో 7గురికి జైలు, ఐదుగురికి జరిమానా

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని తనిఖీలు చేయగా నిబంధనలు అతిక్రమించిన 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం వారిని కాకినాడ మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.శ్రీదేవి ముందు హాజరుపర్చగా 7గురికి ఒక్కొక్కరికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని సామర్లకోట సీఐ కృష్ణభగవాన్ తెలిపారు. మరో 5గురికి ఒక్కొక్కరికి రూ. 10వేలు జరిమానా విధించారు.

# అట్టహాసంగా ప్రారంభం అయిన అమరావతి చిత్రకళ ప్రదర్శన

మొదటిపేజీ తరువాయి

ఈప్రదర్శన నిర్వహించను న్నట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రతిపాదన, అందుకు అనుగుణంగా ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి ఏర్పాటు చేసిన విధానం అభినందనీయం అన్నారు. అమరావతి చిత్ర కళ ప్రదర్శనల్ని ఎంతో స్ఫూర్తి వంతమైన విధానంలో ఏర్పాట్లు చేసిన తేజస్విని ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శన చూడడం తొ పాటు కళలని, కళాకారులని ప్రోత్సహిస్తూ వాటిని కొనుగోలు చేయాలని కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కళ ప్రదర్శనలకు అమరావతి పేరు పెట్టారు కదా అమరావతి లో పెడితే బాగుంటుంది అని నేను సూచిస్తే, రాష్ట్ర సాంస్కృతిక రాజధాని లో పెట్టడం సముచితం అని మంత్రి దుర్గేష్ సూచించడం జరిగిందన్నారు. రాజమండ్రీ సెంట్రల్ జైలు రోడ్ లో చాలా చెట్లు ఉన్నాయి...చాలా బాగుంది...ఇక్కడ చెట్లు బాగా పెరిగాయి.. ఈ చెట్లు నీ వదిలేసినందుకు గత ముఖ్య మంత్రి కి కూడా మెచ్చుకోవాలి అంటూ ఉప సభాపతి చలోక్తి విసరడంతో కార్యక్రమం లో నవ్వులు విరబూసాయి. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, దేశం లోనే విజన్ ఉన్న ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ల ఆలోచనలో ఇక్కడ అమరావతి చిత్ర కళా ప్రదర్శనల్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కళలనీ ప్రోత్సహిస్తూ కళాకారులకి పూర్వ వైభవం తీసుకుని వొచ్చేందుకు చిత్త శుద్ధి కలిగి ఉందన్నారు. ఇక్కడకు అనేక మంది కళాకారులు వచ్చారు...ఆర్టిస్ట్ లకు పెట్టినవి చూసి, వారి ప్రతిభను గుర్తించాలని, వాటిని కొని కళాకారులకి చేయూత ఇవ్వలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనవలసి ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు పురందేశ్వరి అనివార్య కారణాలు, ఇతర కార్యక్రమాల వలన రాలేక పోయారన్నారు. రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఒక మంచి అధికారి అని పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తు, రాష్ట్ర పర్యటక శాఖ అభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. చైర్ పర్సన్ తెజెస్వీ అధ్వర్యంలో ఇంత చక్కటి కార్యక్రమం విజయవంతంగా ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ , కూచిపూడి నృత్యం, కర్ణాటక సంగీతం కళలకి కణాచికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చి దిద్దేలా అడుగులు వేయడం జరుగుతోందనీ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామ కృష్ణలు మాట్లాడుతూ, రాజమండ్రి నగరంలో ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం కు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అమరావతి అనే పేరు లోనే వైబ్రేషన్ వుందన్నారు. నిజం జీవితం లో మన రఘు రామ కృష్ణ రాజు గారు ఒక అల్లూరి సీతారామ రాజు వంటి పాత్ర పోషించడం చూడమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఒక్కటి నిర్వహించలేదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైను, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, సాంస్కృతిక శాఖ సంచాలకులు డి మల్లికార్జునరావు, పలువురు కళాకారులు అధికారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుకు బ్యాంకర్లు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి

మంజూరుకు సంబంధించి గత మార్చి నెల 10 నుంచి 25వ తేదీ వరకు లబ్ధిదారుల ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్వీకరించగా సుమారుగా 57 వేలు దరఖాస్తులు అందినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్లు, జనరిక్ మెడికల్ షాపులు, ఎంఎస్ఎంఈ గ్రూపు లకు, మేదర, కుమ్మరి, శాలివాహన వర్గాల వారికి ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 11న జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా రుణాలు మంజూరు ప్రక్రియను ప్రారంభించనున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా వివిధ మండలాల ఎంపీడీవో, మున్సిపాలిటీల కమిషనర్ల లాగిన్‌ల నుంచి బ్యాంకర్లకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, రుణాలు మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అందిన దరఖాస్తుల్లో 25 శాతం దరఖాస్తులకు ఈ నెల 11న రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.సమావేశంలో డీఆర్వో జె.వెంకటరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు,జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీసీసీబీ సీఈవో ఆర్వీ. నరసింహారావు,బీ ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఉంటుంది

మొదటిపేజీ తరువాయి

వాటి పరిష్కారంపై దృష్టి సారిస్తాం. ప్రజలు సమస్యలు చెప్పుకుంటే భారంగా భావించే నాయకుడు కాదని, తన దృష్టికి వచ్చిన సమస్యలు ఎప్పుడు పరిష్కరిద్దామా అని ఆలోచన చేసే నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. జగ్గయ్య చెరువు కాలనీవాసులంతా సంతోషపడే విధంగా ఈ ప్రాంతంలో సౌకర్యాలు కల్పిస్తామని, సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తుమ్మల బాబు, జనసేన పార్టీ సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

ఉన్నది అడిగారు. అలాగే ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఇంకా ఎంతమంది ఉపాధ్యాయులు కావలసి ఉన్నది వివరాలు అడిగారు. అదేవిధంగా ఇంకెంతమంది సబ్జెక్ట్ ఉపాధ్యాయుల కావలసి ఉన్నది మండలాల వారిగా నివేదికలు తయారుచేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఉపాధ్యాయులు, సిబ్బంది సకాలంలో తప్పనిసరిగా ముఖ హాజరు వేయాలని (ఎఫ్ఆర్ఎస్) అన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి అన్ని గ్రామాల లో సెల్ టవర్లు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి కొత్త స్కూల్ భవనాలు ఏర్పాటు, పాత భవనాలు మరమ్మత్తులు, కొత్త ఆర్.ఓ. ప్లాంట్లు ఏర్పాటు, పాత ఆరో ప్లాంట్లు మరమ్మతులు, కరెంటు మరమ్మతులు, కొత్త మరుగుదొడ్లు ఏర్పాటు, పాత మరుగుదొడ్లు మరమ్మత్తులు, కొత్త డైనింగ్ హాల్ ఏర్పాటు, పాత డైనింగ్ హాలు మరమ్మతులు, పాఠశాలల్లో గ్రౌండ్ మరమ్మతులు, జంగిల్ క్లియరెన్స్, సిబ్బంది వసతి గృహాలు కొత్తవి ఏర్పాటు, పాత భవనాలు మరమ్మతులు, అదేవిధంగా అదనపు తరగతి భవనాలు ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా నివేదికలు తయారుచేసి సమర్పించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాలల్లో విద్యార్థులకు క్వాలిటీ విద్యను అందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని మండలాలకు సంబంధించి విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలలు పరిశీలించి సమస్యలు ఉంటే నివేదిక రూపంలో సమర్పించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ రకాల రిక్వైర్మెంట్లు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామతులసి, కృష్ణమోహన్, మండల విద్యాశాఖ అధికారులు, రామకృష్ణ, సత్యనారాయణ, వై.వెంకన్న, టి.సూరారెడ్డి, తాతబ్బాయి దొర, ముత్యాలరావు, ఢిల్లీ చైతన్య, ఈ.ఆర్.ఎం.ఎస్. ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్, గురుకులం సెల్ అధికారి నాగేంద్ర, అర్చన, రమణి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి శ్రీకారం

**–రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇప్పుడిప్పుడే పారిశ్రామిక ప్రగతి మొదలవుతుందని, రాష్ట్రంలో పరిశ్రమలు రావాలి, తద్వారా ఆదాయం పెరగాలి, పెరిగిన ఆదాయాన్ని ఖర్చు పెట్టాలని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు అన్నారు. కొవ్వూరు లోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధాకృష్ణ నివాసానికి శుక్రవారం భోజనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో కొద్దిసేపు మాట్లాడారు. పరిశ్రమలు రాత్రికి రాత్రే రావని, వైజాగ్‌లో చాలా ఫ్యాక్టరీలు ఏర్పాటులో ఉన్నాయని, అత్యంత వేగంగా నిర్మాణాలు జరిగినా రెండున్నరేళ్ల పడుతుందని, ఉన్న పరిశ్రమలను కాపాడుకుంటూ, కొత్త పరిశ్రమలను స్థాపించి ఆదాయ వనరులు పెంచుకోవాలన్నారు. విలేకర్లు అడిగిన కొన్ని ప్రశ్నలకు బదులిస్తూనే నేను ప్రభుత్వం, మంత్రివర్గంలో లేను, మంత్రిని అడగాల్సిన ప్రశ్నలు నన్నడిగితే ఎలా అంటూ ఎదురు ప్రశ్నించారు. రాష్ట్రంలో ఊహించని దానికన్నా చాలా ఎక్కువగా ఆర్థిక మాన్యం ఉందని, అయినప్పటికీ ఒక్కొకటి చేసుకుంటూ ముందుకు వెళతామని ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో చెప్పారని, అదే నేను చెబుతున్నా అన్నారు. ఇప్పటికే సంపద సృష్టిలో ముఖ్యమంత్రి నిమగ్నమై ఉన్నారని అన్నారు. 10 నెలల్లోనే అన్ని హామీలు అమలు సాధ్యం కాదని, విమర్శించడం చాలా సులువు, కెమెరా ముందు చెప్పారుగా అంటే అడగడంలో తప్పులేదని, అందులో సాధ్యాసాధ్యాలను రాజకీయ నాయకులకన్నా, ప్రజలే ఎక్కువగా గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పుడే బస్ ఎక్కేయాలి అంటే ఎలా మహిళలు అడగాల్సిన ప్రశ్నలు మగవాళ్ళు అడిగేస్తే ఎలా, మహిళలు ఎవరు ఉచిత బస్సు అడగడం లేదంటూ చమత్కరించారు. అమరావతి ద్వారా 60 వేల కోట్ల నిర్మాణాలు జరుగుతాయని, 18 శాతం జీఎస్టీ, అందులో సగభాగం రాష్ట్రానికి ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కేఎస్ జవహర్, జనసేన కొవ్వూరు నియోజక వర్గ కన్వీనర్ టీవీ. రామారావు, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు నర్సిపల్లి హారిక, టిడిపి నాయకులు సూరపని చిన్ని, సూర్యదేవర రంజిత్, వేగి చిన్నా, జనసేన నాయకులు మారిశెట్టి వెంకటేశ్వర రావు, సుంకర సత్తిబాబు, బీజేపీ నాయకులు కె.జగన్, ఎపిఆర్ చౌదరి, దేగల సునీత, ఇందుగుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి

**– ఆర్టీసీ డిపో మేనేజర్ వైవివిఎస్ కుమార్**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కార్మికులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తే ఆ సంస్థ అభివృద్ధి చెందుతుందని కొవ్వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వైవివిఎస్ కుమార్ అన్నారు. శుక్రవారం డిపోలో అత్యంత ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు పురస్కారం అందించారు. ఈ సందర్భంగా 1340 లీటర్లు డీజిల్ ఆదా చేసిన డ్రైవర్ వైడి రావు ప్రథమ స్థానంలో నిలవగా, జిఎస్ రావు ద్వితీయ స్థానంలో నిలిచారు. కండక్టర్ విభాగంలో 42.78 పాయింట్లు సాధించిన కండక్టర్ ఎం. విజయ ప్రథమ స్థానం, 42.38 పాయింట్లు సాధించిన ఎండి రఫీఉల్లా బేగ్ ద్వితీయ స్థానం సాధించారు. వారికి డిపోలో జరిగిన కార్యక్రమంలో ప్రశంసాపత్రం, నగదు బహుమతిని డీఎం చేతుల మీదుగా అందజేశారు.

## ఏఎస్సై రమణారెడ్డికి ఎస్సైగా పదోన్నతి



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఆలమూరు పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రమణారెడ్డి ఎస్సైగా పదోన్నతి పొందారు. ఇటీవల ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ ఉత్తర్వులు మేరకు పదోన్నతి లభించడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు రమణారెడ్డిని రావులపాలెం అదనపు ఎస్సైగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం రమణారెడ్డి రావులపాలెం అదనపు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. సిఐ శేఖర్ బాబు ఆయనను ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా ఉన్నతాధికారుల ఆదేశానుసారం నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యోగంలో పనిచేసే ప్రతి ఒక్కరికి ఉన్నత స్థాయికి చేరే అవకాశాలు ఉంటాయన్నారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఉన్నతాధికారుల ఆశీస్సులతోనే పదోన్నతులు పొందుతున్నానని చెప్పారు. అలాగే గత 38 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో రమణారెడ్డి విధులు నిర్వహించి సుదీర్ఘ సర్వీస్‌లో ఎలాంటి రిమార్కులు లేకుండా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి పొందిన ఆయనను పలువురు ఉన్నత స్థాయి అధికారులతో పాటుగా మండల స్థాయి నాయకులు, సిబ్బంది అభినందించారు.

## వైఎస్సార్ సీపీ సామర్లకోట నుంచి ఇద్దరి సస్పెన్షన్





సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పరిధిలో వైఎస్సార్ సీపీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న ఇద్దరిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు విడుదల చేసింది. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సామర్లకోట మున్సిపల్ చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణ సామర్లకోట మండలం పి వేమవరం గ్రామానికి చెందిన జడ్పీటిసి ఎలిశెట్టి అమృత భర్త ఎలిశెట్టి సూర్యనారాయణమూర్తి( నరేష్) ను పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్ప డుతున్నట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పార్టీ క్రమ శిక్షణ కమిటీ సిఫార్సుల మేరకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలోవేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్ర ప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్ర సాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## ఉభయ గోదావరి జిల్లాల భజన కళాకారుల సంక్షేమ సంఘం

**– నూతన అధ్యక్షునిగా 'యడవిల్లి'**



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల భజన కళాకారుల సంక్షేమ సంఘం ఎన్నికలు పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం పద్మశ్రీ కన్వెన్షన్ హాల్ నందు శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నూతన కమిటిని ఎలిశెట్టి కామరాజు, నేతి వీరభద్రరావుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా యడవిల్లి సూర్య చక్రం (పరిజల్లిపేట), ఉపాధ్యక్షులుగా ఇనుగంటి రామకృష్ణ (దివిలి), గౌరవాధ్యక్షులుగా దువ్వా అచ్చారావు, గోపు సూరిబాబు, బందారు మంగబాబు, పోతుల వీరన్న చౌదరి, మావిరెడ్డి నెహ్రూలు, సెక్రటరీగా గడపా శివ, జాయింట్ సెక్రటరీగా పచ్చిపాల ప్రసాదరావు, కోశాధికారిగా పంచాది రామకృష్ణ, డైరెక్టర్లుగా కొత్త శ్రీనివాసరావు, గుర్రం అప్పన్నదొర, చవుటిపల్లి త్రిమూర్తులు, పసుపులేటి నాగరత్నం, కోడిగుడ్డు పూర్ణదేవి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా పోతుల వీరన్న చౌదరి, పచ్చిపాల ప్రసాదరావు, నూతన అధ్యక్షులు యడవిల్లి సూర్యచక్రంలు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు ఎంతో దైవభక్తి కలిగి ఉండడంతో పాటు, భజన సమాజాలలో చురుగ్గా పాల్గొని తమ ప్రత్యేకత చాటుకుంటున్నారని, వీరిని ఆదర్శంగా పలువురు తీసుకుని ఇటువంటి కార్యక్రమలకు తొడ్పాటు నివ్వాలని వారు తెలిపారు. గ్రూప్ అడ్మిన్‌గా మర్లావ గ్రామానికి చెందిన కామన స్వామి వ్యవహరించడం పలువురికి ఆదర్శమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల భజన సమాజ సభ్యులు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అధికారుల అనాలోచిత నిర్ణయాలే ఐసిఆర్‌పిలకు శాపాలు

- అప్పు చేసైనా సరే పీఎండీస్ కిట్లు ఇవ్వాల్సిందే
- డ్వాక్రా సంఘాలలో లోన్లు ఇప్పించడం ద్వారా అప్పుల రొంపిలోకి
- గత రబీ సీజన్‌కు పెట్టిన పీఎండిఎస్ కిట్లు పురుగుల పాలు
- నేటికీ ఆర్బికే సెంటర్లలో మూలుగుతున్న గత సీజన్ కిట్లు
- అసలే జీతాలు లేక మూలుగుతున్న ఐసిఆర్‌పిల మెడపై తాజాగా రుణభారం




**పెరవలి,మేజర్‌న్యూస్ :** అధికారుల అనాలోచిత నిర్ణయాలే ఐసిఆర్‌పిలకు శాపాలుగా మారాయి. అప్పు చేసైనా సరే నవధాన్యాలతో కూడిన పీఎండీఎస్ కిట్‌లు రైతులకు ఇవ్వాలని అధికారుల చేస్తున్న ఒత్తిడి తో డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు తీసుకునేందుకు ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లు, యూనిట్ ఇన్చార్జులు, డివిజన్ ఇన్చార్జిలు డిఆర్డిఏ అధికారులు చుట్టూ డ్వాక్రా సంఘాల చుట్టూ తిరుగుతున్నారు. 2016 లో ప్రారంభించిన (ఇంటర్నల్ క్రాఫ్ రిసోర్స్ పర్సన్) ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లు నియామకం జరిగి 10 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ తమ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడేలా ఉందని ఇటీవల పరిణామాలు చూస్తే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందాన ఒకవైపు 13 నెలలుగా జీతాలు రాని ప్రకృతి వ్యవసాయ వాలంటీర్లను ప్రస్తుతం రాబోయే ఖరీఫ్ సీజన్ కొరకు అప్పుచేసి పెట్టుబడిపెట్టి నవధాన్యాలుతో కూడిన పిఎండిఎస్ స్కిట్లు రైతులకు అందించమని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వాలంటీర్ల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడి పెట్టడానికి సొమ్ములు లేకపోతే డ్వాక్రా సంఘాల నుండి రుణాలు తీసుకుని అయినా సరే పిఎం డిఎస్ కిట్ లు 30 రకాల విత్తనాలను కిట్లుగా తయారుచేసి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా రైతులకు అందించమని వీరిపై అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. లక్షల రూపాయలు జీతాలు తీసుకునే అధికారులకు లేని బాధ్యత 13 నెలలుగా జీతాలు లేని వాలంటీర్లైన తమపై మోపుతున్నారని వారువాపోతున్నారు. ఇప్పుడు అప్పులు చేసి నవధాన్యాలతో కూడిన 30 రకాల చిరుధాన్యాలను కిట్లుగా తయారుచేసి రైతులకు ఇవ్వమనటం ఎంతవరకు సబబు అని వాటికొరకు అప్పులు చేస్తే తాము ఆ అప్పు తీర్చేదెలా తమ కుటుంబాలను పోషించుకునేదెలా అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో వ్యవసాయ శాఖ ద్వారా నవధాన్యాలు టార్పాలిన్లు వ్యవసాయదారులకు సబ్సిడీ రేట్లపై ఇచ్చేవారని అదేవిధంగా ఇప్పుడు ప్రభుత్వం ద్వారా ఈ కిట్లు వాటికి సంబంధించిన విత్తనాలు తమకు అందిస్తే తాము క్షేత్రస్థాయిలో వ్యవసాయదారులకు అందించి అధికారుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయగలమని అంతేగాని తాము అప్పు చేసి ఈ కిట్లను సరఫరా చేయలేమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను గుర్తించే సర్వేను కూడా తమకే అప్పగించారని నామమాత్రం గౌరవ వేతనంతో తమను వెట్టిచాకిరీ చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో పని గంటలు నిర్ధారించడానికి ఉదయం సాయంత్రం లింక్ ద్వారాఅటెండెన్స్ వేయమంటున్నారని ఎనిమిది గంటలు పని చేయాలని నిర్ధారించిన అధికారులు తమకు కనీస వేతనం ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదో చెప్పాలన్నారు. కనీస వేతనం ఇవ్వాలని తమను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడకుండా తమను మనుషులుగా గుర్తించి తమకు కనీస వేతనం, వేతనంతో కూడిన సెలవుల సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,అధికారులు ప్రకృతి వ్యవసాయ వాలంటీర్ల గోడు పట్టించుకుని వారికి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

ఈ విషయంపై పెరవలి ఏపీఎం రామకృష్ణను మేజర్ న్యూస్ వివరణ కోరగా తమ అధికారి డిఆర్డిఏ పిడి మూర్తి గారి ఆదేశాల మేరకు తాము ఐసిఆర్ పి లకు డ్వాక్రా సంఘాల ద్వారా 50వేల రూపాయలు రుణాలు మంజూరు చేయటానికి అనుమతినిచ్చామని తెలియజేశారు.

# దాతల సహకారంతో పెరవలి హైస్కూల్ విద్యార్థులకు భోజన ప్లేట్లు బహుకరణ



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి గవర్నమెంట్ హై స్కూల్ నందు ఏప్రిల్ మూడో తేదీ శుక్రవారం రాజమండ్రి వాస్తవ్యులు లెక్కించేట్టి వెంకట సుబ్బారావు ఆర్థిక సహకారంతో స్కూల్ బాల బాలికలకు 150 భోజన ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవి కుమార్, కూటమి నాయకులు సలాది కృష్ణమూర్తి, పెరవలి గ్రామ జనసేన అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్,నాగిరెడ్డి నాగేశ్వరరావు, సలాది శ్రీహరి, గ్రామ సర్పంచు జోసఫ్, గ్రామ జనసేన ఉపాధ్యక్షులు మారిశెట్టి రాంబాబు, ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ తదితరులు చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. ఏలేశ్వరం మండలం లో రబి సీజన్ 2024-25కు గాను 16 రైతు సేవా కేంద్రాలకు సంబంధించిన ఎనిమిది క్లస్టర్లలో ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు మండల ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పొలాలకు సంబంధించిన యంత్రాలు లేని పరిస్థితి ఉండేదని కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగతిన రైతులకు సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి, ధాన్యం కొనుగోలు చేసిన సొమ్మును ఎకౌంట్లో 72 గంటలు వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ చొరవతో మండలంలోని 50 లక్షలు రూపాయలు సబ్సిడీతో యంత్రాలను కొనుగోలు చేయడం జరిగిందని అన్ని మండలాల్లో యంత్రాలు పని చేసే విధంగా అమె కృషి చేశారన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిని బి జ్యోతి మాట్లాడుతూ రవి సీజన్లో కనీస మద్దతు ధర సాధారణ రకానికి 100 కేజీలకు-2300 రూపాయలు, 75 కేజీలకు-1725 రూపాయలు, గ్రేడ్ ఏ రకానికి 100 కేజీలకు-2320 రూపాయలు, 75 కేజీలకు-1740 రూపాయలు, తేమ 17 శాతం లోపు ఉండేలా ఆరబెట్టాలని ఆమె తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందిని వినియోగించుకుని కేవలం రెండు రోజుల్లో కనీస మద్దతు ధర పొందగలరని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూతి బూరయ్య, జ్యోతుల పెద్దబాబు,బస్వా ప్రసాద్,తాసిల్దార్ టిఆనంద్‌కుమార్, ఎంపీడీవో సూర్యనారాయణ, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు,గ్రామ కార్యదర్శులు, రైతు సేవా కేంద్రం ఇన్చార్జిలు,గ్రామ రెవెన్యూ అధికారులు,ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలను పురస్కరించుకుని కొవ్వూరు ప్రెస్ క్లబ్ ఆద్వర్యం లో ప్రజలకు మజ్జిగ పంపిణీ చేసారు. ప్రెస్ క్లబ్ కార్యదర్శి తోట అవినాష్ దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా అవినాష్ వితరణతో మజ్జిగ పంపిణీ చేసారు. చలివేంద్రాన్ని కొవ్వూరు మున్సిపల్ కమీషనర్ టి. నాగేంద్ర కుమార్ ప్రారంభించి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చే కార్యక్ర మాలు చేపట్టిన ప్రెస్ క్లబ్.సభ్యులను అభినందిస్తున్నా అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నల్లా నాయుడుబాబు, ఎస్ వివి.సత్యప్రసాద్, పుప్పాల సురేష్, సభ్యులు గరగ ప్రసాద్, రవికుమార్, శర్మ, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగురాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద శుక్రవారం మజ్జిగ పంపిణీ చేశారు. దీనిలో భాగంగా పెద్దాపురం పట్టణంలో కాకుండా పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు.

## తప్పుడు కేసులు పెట్టి గిరీష్ మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నాయకుల ప్రోద్భలంతో తన తమ్ముడు ఆలపు గిరీష్ పై తప్పుడు కేసులు పెట్టి గిరీష్ మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సామర్లకోట బలుసుల పేటకు చెందిన ఆలపు ప్రవీణ్ కుమార్, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ను కలిసి శుక్రవారం వినతిపత్రం అందచేశారు.స్థానిక వైసీపీ నాయకుల ప్రోద్భలంతో తన తమ్ముడు పై తప్పుడు కేసులు పెట్టారని దీంతో అప్పటి సామర్లకోట ఎస్.ఐ అభిమాన్యు తీవ్రంగా వేదించచడంతో గిరీష్ ఆత్మహత్య చేసుకున్నాడని తదనంతరం ఈ కేసును తప్పుదారి పట్టించారని అన్నారు.దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని రాజప్ప ను.కోరారు.దీనిపై రాజప్ప కాకినాడ జిల్లా ఎస్పీ కు రిఫర్ చేస్తూ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టాలని కోరారు.

# ఖండవల్లి గ్రామంలో 19 రామాలయాలలో కొలువైన శ్రీరాముడు












**– వీధికో రామాలయం ఖండవల్లి ప్రత్యేకత**

**– మా ఇంటి ఇలవేల్పు రాముడు**

**పెరవలి,మేజర్‌న్యూస్ :** శ్రీరామనవమి వస్తుందంటే చాలు దేశవ్యాప్తంగా రామాలయాల వద్ద సందడి గురించి చెప్పనక్కర్లేదు. శ్రీరామనవమి సందర్భంగా అంతకంటే ఎక్కువ సందడి ఖండవల్లి గ్రామంలో ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట భవ్య రామ మందిర నిర్మాణం తర్వాత దేశవ్యాప్తంగా రామాలయాలకు భక్తుల ఆదరణ పెరిగింది. అయితే వీటన్నిటికీ అతీతంగా 1756వ సంవత్సరం నుండి తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలోనిఒక గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి అంటే ఆశ్చర్యం కలిగించక మానదు. ఊరుకో రామాలయం లేదంటే... వీధికో రామాలయం ఉండవచ్చు కానీ ఇక్కడ ఓగ్రామంలో ఇంటిపేరున రామాలయాలు వెలిశాయి. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఆ గ్రామంలో 19 రామాలయాలు ఉన్నాయి. ఇవి అన్ని ఇంటిపేరున కులం పేరున ఏర్పాటు చేశారంటే ఇక్కడ రామలోరికిఎంతటి ప్రాధాన్యం ఉందోఅర్థం చేసుకోవచ్చు. ఈ రామాలయాలను చూడాలంటే తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామం వెళ్ళవలసిందే. ఈ గ్రామంలో అన్ని కులాలు, మతాలు ఉన్న రాముడిని మాత్రం అన్ని వర్గాలు వారు కులాలవారు ఆరాధించడం ఈ గ్రామ ప్రత్యేకత. కాపులు,రాజులు,శెట్టిబలిజ,గౌడ,రజకులు, మాలల కు, మాదిగలకు, బ్రాహ్మణులకు రామాలయాలతో పాటు ప్రతి ఇంటి పేరున ఒక రామాలయం ఉంది. ఖండవల్లి గ్రామ జనాభా ప్రస్తుతం 18 వేల మంది. ఈ గ్రామం పెరవలి మండలంలోనే పెద్ద గ్రామం. ఈ గ్రామంలో 1756వసంవత్సరంలో ఒక రామాలయం ఉండేదని అది మారుమొఖం వారి రామాలయం అని అది జంగాల వీధిలో ఉండేదని గ్రామస్తులు అందరూ ఇక్కడే శ్రీరామనవమి వేడుకలు జరుపుకునే వారని పెద్దలు చెబుతూ ఉంటారు. తర్వాత కాలక్రమీన గ్రామంలో జనాభాపెరగడంతోకులానికో రామాల యం వెలిసింది ఇదిమరీఎక్కువఅవటంతో ఇంటిపేర్ల తో రామాలయాలు నిర్మాణం అయ్యాయి. శ్రీరామ నవమి వచ్చిందంటే చాలు ఖండవల్లి గ్రామం అంతా రామనామ స్మరణతో మారుమ్రోగుతుంది. ఈసారి శ్రీరామనవమి ఏప్రిల్ 6వతేదీఆదివారం జరగ నుండటంతో శ్రీరామనవమి వేడుకలకు ఖండవల్లి గ్రామంలో ఇప్పటినుండే ఏర్పాట్లు చేస్తున్నారు. ఖండవల్లి గ్రామంలోని ప్రతి రామాలయం వద్ద పోటా పోటీగా చలువ పందిర్లు మైక్ సెట్‌లు విద్యుత్ దీపాలు అలంకరణ చేస్తున్నారు. మరో విశేషమేమి టంటే శ్రీరామనవమి రోజున శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవాలు జరిపించడానికిగ్రామస్తులు అందరూ పోటీలుపడిమరీపీటలు మీద కూర్చుంటారు. కళ్యాణం రోజున ఆలయాలకు విచ్చేసిన భక్తులకు చలివిడి పానకాలు, ప్రసాదంతో పాటు విసనకర్రలు, ముత్యాల తలంబ్రాలు పంచి పెడుతూ ఉంటారు ఉత్సవాలు జరిగే రోజులలో రోజుకొక గుడి వద్ద అన్నసంతర్పణ ఏర్పాటు చేస్తూ ఉంటారు శ్రీరామనవమి వేడుకలు చూడటానికి ఖండవల్లిగ్రామానికిఒక్కసారైనా వెళ్లాలని పరిసర గ్రామాల ప్రజలు అనుకుంటూ ఉంటారు.

## వాకర్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభం




**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక జ్యోతుల నెహ్రూ కాలనీ ఫెన్షనర్ల భవనం సమీపంలో గల ఆంజనేయ స్వామి గుడి వద్ద వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట వారి ఆధ్వర్యంలో మాజీ గవర్నర్ కొత్త కొండబాబు మరియు ఎలెక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ సంయుక్తంగా చలి వేంద్రం ప్రారంభించారు. ఈరోజు ప్రారంభం సందర్భంగా మజ్జిగను పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ ప్రతి సోమవారం దాతల సహాయంతో మజ్జిగను, చల్లటి మంచి నీళ్లను ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బాటసారులకు అందిస్తామని తెలిపిరి. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ముమ్మిడివరపు సురేష్ మాట్లాడుతూ సంవత్సరానికి వేయి కిలో మీటర్లు మరియు నెలకు వంద కిలోమీటర్లు చొప్పున ప్రతివాకర్ నడిచిఎదుటవారిని నడిపించాలని పిలుపు నిచ్చారు.. అదేవిధంగా పర్యావరణం పరిరక్షణకు మొక్కలు నాటడం జరుగుచున్నదని ఎలెక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ చేతులమీదుగా పెక్షనర్ల భవనం వద్ద మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ కొత్త కొండ బాబు , ఎలెక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ , అధ్యక్షుడు ముమ్మిడివరపు సురేష్, కార్యదర్శి సతీష్ , జోనన్ చైర్మన్ వెత్సా నాగ సత్య, ఉపాధ్యక్షుడు కంటే ఉదయ భాస్కర చౌదరి, సీనియర్ వాకర్స్ చంద్రమౌళి వెంకట శాస్త్రి, దామెర భాస్కర రావు, కె.సత్యనారాయణ మొదలగు పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వ సెర్ప్‌తో ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి అవగాహన ఒప్పందం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సొసైటీ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్ ) సహకారంతో భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం కింద ఒక వర్క్‌షాప్ నిర్వహించింది.

ఈ మేరకు సెర్ప్ ఆంధ్రప్రదేశ్‌తో ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసింది. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సదస్సులో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పీఓలు)కు అవసరమైన మార్కెట్ పరిజ్ఞానం , డిజిటల్ సాధనాలు వారి వ్యాపారాలను విస్తరింప చేయడానికి వ్యూహాలతో సన్నద్ధం చేయడంపై దృష్టి సారించిందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ప్రైవేట్ లేబుల్ కిరాణా వ్యాపారానికి సోర్సింగ్ అవకాశాలను కూడా వర్క్‌షాప్ నొక్కి చెప్పిందన్నారు. దీని వలన రైతులు, వ్యవసాయ వ్యాపారాలు జాతీయ మార్కెట్ అవకాశాలను పొందగలుగు తాయని అన్నారు.

ఈ భాగస్వామ్యంలో భాగంగా ఎంఎస్‌ఎంఈలు, వ్యవసాయ వ్యాపారాలు, రైతు సంఘాలకు వ్యూహాత్మక మార్కెట్ అనుసంధానిత, ఇ కామర్స్ ఏకీకరణకు తోడ్పాటు అందించడం ద్వారా మద్దతు ఇస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం రాష్ట్రంలోని చిన్న వ్యాపారాలు మరియు రైతులకు స్థిరమైన వృద్ధి, జీవనోపాధి కల్పన మరియు ఆర్థిక చేరికను అందించటం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాలు రైతులకు మద్దతు ఇవ్వడం ఫ్లిప్‌కార్ట్ లక్ష్యంలో అంతర్భాగం అని, తాము దృష్టి సారించిన అత్యంత కీలకమైన ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అన్నారు. సెర్ప్‌తో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా, వ్యవసాయ వ్యాపారాలు , గ్రామీణ వ్యాపారులకు అవసరమైన సాధనాలు, పరిజ్ఞానం మరియు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వారి పరిధిని విస్తరించడానికి మరియు విజయం సాధించడానికి అవకాశాలను కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగములో ఇంజనీరింగ్ అనువర్తనాల అల్గారిథమ్‌లు మరియు గణన సిద్ధాంతం అనే అంశం మీద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఘనంగా మొదలైంది. వివిధ దేశాలకు మరియు రాష్ట్రాలకు చెందిన అనేక మంది అభ్యర్థులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మొదటి రోజు ఉదయం సదస్సులో ఐ.ఐ.ఐ.టీ హైదరాబాద్‌లో ఈమెరిటస్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న టువంటి డా. బి. యజ్ఞనారాయణ మరియు ది యూనివర్సిటీ ఆఫ్ న్యూకేసుల్ ఆస్ట్రేలియాలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న టువంటి డా.ఆసాది శ్రీనివాసులుముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ది. 05-4-2025 న రెండో రోజు జరగనున్న కాన్ఫరెన్స్‌లో ముఖ్య ఉపన్యాసకులుగా ఆర్.ఎం.ఐ.టి యూనివర్సిటీ మెల్బోర్న్ ఆస్ట్రేలియాలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న టువంటి డా. సామ్ గౌందర్ మరియు ఇన్ఫోసిస్ టొరంటో కెనడాలో టెక్నికల్ టెస్ట్ లీడ్ గా విధులు నిర్వహిస్తున్న డా.మహమ్మద్ ఇంతియాజ్ అహ్మద్ పాల్గొంటున్నారని డిప్యూటీ ప్రొ ఛాన్సిలర్ డా.యం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. మొదటి రోజు సదస్సు ముగింపు కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.ఎం.బి.శ్రీనివాస్,ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డా.ఎస్.రమాశ్రీ , రిజిస్ట్రార్ డా. జీ. సురేష్, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా.డోలా సంజయ్ ఎస్, అసోసియేట్ డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా ఎం. వి. రాజేష్ ,అసోసియేట్ డీన్ ఫ్రెష్మన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డా.ఏ.వానతి విభాగాధిపతి మరియు కన్వీనర్ డా.కే.స్వరూప, కోఆర్డినేటర్ మరియు పబ్లికేషన్ చైర్ డా.పి.సుబ్బారావు మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల



**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** మల్లేపల్లి గ్రామంలో గల అన్నపు రాజుపేటలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్‌ను పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై ప్రారంభించారు. అనంతరం రైతుకు మినీ ట్రాక్టర్ (పవర్ టిల్లర్) ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అంది ంచారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ పఖ్వాడా కార్యక్రమ సన్నద్ధతపై సమీక్ష సమావేశం



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** పోషణ్ పఖ్వాడా కార్యక్రమం మహిళా శిశు అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో 7వ పోషణ్ పఖ్వాడా ప్రారంభమై ఏప్రిల్ 8 నుండి 22వ తేదీ వరకు నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్ట ర్ టీ.నిషాంతి లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్ వైద్య శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించి సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 22 వరకు పూర్తిస్థాయిలో నిర్వహించి కార్యక్రమాన్ని సఫలీకృతం చేయాలన్నారు. కార్యక్రమాన్ని నిర్వహణపై తగిన సూచనలు జారీ చేశారు. పోషణ్ అభియాన్లో భాగమైన ఈ ఆరోగ్య పోషణ బలవర్ధకమైన ఆరోగ్యక రమైన ఆహారం స్వీకరణ అంశాలపై పూర్తిస్థాయి అవగాహనను ప్రోత్సహి ంచడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పిల్లలు మహిళల పోషకాహార స్థితిలో మెరుగుదల సాధించడానికి ప్రధానమంత్రి 'పోషణ్ అభియాన్ ను ప్రారంభించారన్నారు. అప్పటి నుండి, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పోషణ్ పఖ్వాడాను జరుపుతోందన్నారు. ప్రతి సంవత్సరం మార్చి నెలలో 15 రోజుల పాటు పోషణ్ పఖ్వాడ జరుపుకుంటారనీ. జిల్లా లోతీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడు తున్న పిల్లలను గుర్తించి, వారికి ప్రత్యేక శ్రద్ధ మరియు పోషణను అంగన్వాడి కేంద్ర పరిధిలోని అంగన్వాడి పోషణ పెక్వాడ కార్యక్రమం అంగన్వాడి గర్భిణీలు పోషకాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారు.అలాగే ప్రతిరోజు బలవర్ధకమైన ఆహారాన్ని కూడా తీసుకో వాలన్నారు. పిల్లల తల్లులకు ఇచ్చిన గ్రోత్ కార్డులలో బరువు సూచించిన విధంగా ఉండాలని ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి పిల్లల బరువులు ఎత్తులు తనిఖీ చేయించి వారి ఎత్తు బరువు, పెరిగేలా చూడాలన్నారు అలాగే ప్రీ స్కూల్ కు వచ్చే పిల్లలను ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రాలకు పంపిస్తే ఆటపాటల విద్య తోపాటు అంగన్వాడి టీచర్లు పిల్లలను తల్లులుగా చూసుకోవాలన్నారు. అలాగే పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలపై తల్లులకు కిశోర బాలికలకు అవగాహన పెంపొందించాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో గ్రామ మండల ప్రాజెక్ట్ జిల్లా స్థాయిలో నిర్వహించే ర్యాలీలోను అవగాహన కార్యక్రమాల్లోనూ పొదుపు సంఘాల సభ్యులు పాల్గొనేలా సూచనలు జారీచేయాలని డిఆర్డిఏ పిడినీ ఆదేశించారు. అదేవిధంగా లబ్ధిదారులు సంఘాల ద్వారా బెనిఫిషరీ రిజిస్ట్రేషన్ చేయించు కునేలా ప్రోత్సహించాలన్నారు.ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో జరిగే అవగా హన కార్యక్రమాల్లో గర్భి ణీలు బాలింతలు చిన్న పిల్లలు తీసుకోవలసిన వ్యాక్సినేషన్ హెల్త్ చెకప్ లు గురించి నవజాత శిశువు గురించి తీసుకో వలసిన జాగ్రత్తల గురించి వారి బరువు పర్యవేక్షణ తల్లిపాల ప్రాముఖ్యత మరియు బరువు తక్కువ పిల్లలకి జిల్లాస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి డాష్ బోర్డులో యాక్టివిటీస్ని అప్లోడ్ చేయాలని ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మరియు గ్రామ, మండల, ప్రాజెక్టు జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని పరిశుభ్రమైన త్రాగునీరు గురించి, మరుగుదొడ్ల వాడుక గురించి అవగాహన కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం



అల్లవరం, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ బెండముర్లంక నాయకులు గుర్రం కృష్ణ (జీకే) ఆధ్వర్యంలో కూటమి నాయకుల సహకారంతో కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిమ్స్ హాస్పిటల్స్ చైర్మన్ కె.వి.సత్యనారాయణరాజు విచ్చేశారు.

ఈ కార్యక్రమంలో అమలాపురం టౌన్, రూరల్, అల్లవరం మండలం జనసేన నాయకులు, బెండమూర్లంక టిడిపి నాయకులు యాళ్ళ కాసుబాబు, బీజేపీ నాయకులు లింగం చిన్ని , బెండమూర్లంక నీటి సంఘం అధ్యక్షులు గుర్రం రత్న ప్రసాద్, గుర్రం రాజీవ్, పిండి గణపతి, నల్లా రాము, కటికిరెడ్డి బాబి, పోచినపెద్ది వెంకటేష్, ఈలి వెంకట్, ఒగ్గు గిరీష్, చవ్వకుల సతీష్, ముత్యాల రాజు, యాళ్ళ బాబీ, యాళ్ళ రాధ, సిరిగినీడి సత్తిబాబు, రోళ్ళ సుభాష్, యర్రంశెట్టి సతీష్, కొణిదెల వీరబాబు, యాళ్ళ నవీన్, నూకల రాజు, యాళ్ళ రవి, చెరుకూరి సాయి, పసలపూడి సురేష్,చెరుకూరి సంతోష్ పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగబాబు



గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలోని కోకిలవాణి హాస్పిటల్ రోడ్‌లో సీఎస్ఆర్ నిధులు రూ.88.98 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం గౌరవ శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు.. శాసనమండలి ప్రభుత్వ విప్ హరిప్రసాద్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ జీ.బిందు మాధవ్, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రిలోని వివిధ సౌకర్యాలను వార్డులను ఎమ్మెల్సీ నాగబాబు పరిశీలించారు. వైద్యాధికారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో పిఠాపురం ప్రాంతం అభివృద్ధి అథారిటీ (పాడా) ప్రాజెక్ట్ అధికారి చైత్రవర్షిణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జె.నరసిం హనాయక్, పిఠాపురం నియోజకవర్గం ఇతర ప్రజాప్రతినిధులు, గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా డాన్ బోస్కో ప్రిపరేటరీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే







రావులపాలెం,మేజర్‌న్యూస్ :రావులపాలెం పట్టణంలో ఎంతోమంది ప్రమ ుఖులు తయారుచేసిన విద్యా సంస్థ ఏదైనా ఉంది అంటే అది డాన్ బోస్కో స్కూల్ అని రావులపాలెం జాన్ కార్టర్ మినిస్ట్రీస్ డైరెక్టర్, యాళ్ల శ్యాం సుందర్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం డాన్ బోస్కో ప్రిపరెటరీ స్కూల్ ఆవరణలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమానికి విరు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నేటి పిల్లలు ఇంట్లోనే తుపాకీ కన్నా ప్రమాదమైన సెల్ ఫోన్‌లతో గడుపు తున్నారని, వాటికి దూరంగా ఉంచకపోతే రేడియేషన్‌కు గురికాక తప్పదని, సెల్‌కు బానిస ఐతే భవిష్యత్తు ప్రమాదం కు దారి తీస్తుందని హెచ్చరించారు. రావులపాలెం ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ అచ్చుతాంబా మాట్లాడుతూ విలువలు, క్రమశిక్షణతో కలిగిన విద్యను అందించడంలో డాన్ బోస్కో స్కూల్ కీలక పాత్ర వహిస్తుంది అనడంలో సందేహం లేదన్నారు. తదుపరి వీరి చేతులు మీదుగా గ్రాడ్యుయేట్ పట్టాలను అందించారు. చిన్న పిల్లలు చేసే నృత్యరూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో డాన్ బోస్కో స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ బాల్తాజర్, రావులపాలెం ఆర్టీసీ స్టేషన్ మేనేజర్ గురవయ్య నాయుడు, ప్రిపేట్రరీ స్కూల్ హెడ్ మిస్ట్రీస్ సిస్టర్ జెస్సి, టీచర్ జ్యోతి, సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాల క్యాలెండర్, గోడ పత్రిక ఆవిష్కరణ



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోన సీమ జిల్లా నందు 2025-2026 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి మొదటి త్రైమాసికానికి ఏడు నియోజకవర్గాల పరిధిలో నిర్వహించనున్న జాబ్ మేళాల క్యాలెండర్, గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ శుక్రవారం సాయంత్రం క్యాంప్ కార్యా లయము నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి హరిశేషు మాట్లాడుతూ ఏప్రిల్ 4 తేదీన అమలాపురంలో నియోజకవ ర్గంలో జాబ్ మేళా నిర్వహించామని, ఏప్రిల్ 17వ తేదీ పి.గన్నవరం నియోజకవర్గంలో, మే రెండో తేదీ మండపేట నియోజకవర్గంలో,మే 16వ తేదీ కొత్తపేట నియోజకవర్గంలో, మే 23వ తేదీ ముమ్మిడివరం నియోజకవర్గంలో, జూన్ 6వ తేదీ రాజోలు నియోజకవర్గంలో, జూన్ 13వ తేదీ రామచం ద్రపురం నియోజకవర్గంలో ఈ జాబ్ మేళాలు నిర్వహించడా నికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాసా జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెండరు ఖరారు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది పథక నిర్వహణలో అత్యంత అవసరమయ్యే ఎం బుక్స్, మస్టర్ సీడ్స్ డిమాండ్ బ్లా ఫారమ్స్, శ్రమ శక్తి సంఘాల రిజి స్ట్రేషన్ పారాలు, ఫండ్స్ ట్రాన్స్ ఫర్ఆర్డర్ రిజిస్టర్లు, ఇతర రకాల ఏడు రిజిస్టర్లు ప్రింటింగ్ చేసి ఏడాదిపాటు సరఫరా చేయడానికి గాను సీల్ టెండర్లు కోరడం జరిగిందని జిల్లా పర్చేజింగ్ కమిటీ అధ్యక్షులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిషాంతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కలెక్టరేంట్ నందు షీల్డ్ టెండర్ బాక్సను ఆమె ఓపెన్ చేశారు, దీనిలో నలుగురు ప్రింటర్స్ నామినేషన్లు దాఖలు చేయగా, మూడు నామినేషన్లు అర్హత పొందగా మదర్ తేరిసా ప్రింటర్స్ కొవ్వూరు వారు అతి తక్కువ రేట్లు కోడ్ చేయగా వారికి టెం డర్ను ఖరారు చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, సభ్యులు పంచాయతీరాజ్ ఎస్ఇ పి.రామకృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి సాయినాథ్ జై చంద్ర గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## పెదగెద్దాడ రామాలయంలో ఘనంగా విగ్రహాలు ప్రతిష్ట





**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పెద్దగెద్దాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శు క్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులందరూ కమి టీగా ఏర్పాడి నూతనంగా రామాలయం నిర్మించుకొని శాస్త్రో క్తంగా, పండితుచే హెూమములు, ప్రత్యేక పూజలు జరిపిం చిన తరువాత శ్రీ సీతారామ లక్ష్మణ హనుమ స్వామి వార్లను విగ్రహ ప్రతిష్ట జరిపించారు. అనంతరం ఆలయ కమిటీ గ్రామంలోని భక్తులకు, ప్రజలకు భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా పెదగెద్దాడ పరిసర గ్రామాల ప్రజలు నూతన ఆలయంలో స్వామి వార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి కో- ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియజేశారు.

# ఫార్మా విద్యార్థిని నాగఅంజలి మృతి బాధాకరం

**- ఆడవాళ్ళ జోలికొస్తే తాటతీస్తానన్న పవన్ కళ్యాణ్ ఏమయ్యాడు?**

**- వైసిపి ఉమ్మడి గోదావరి జిల్లాల మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ జమ్మలమడక నాగమణి**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** బొల్లినేని ఆసుపత్రిలో మేనేజర్‌గా పనిచేస్తున్న దీపక్ లైంగిక వేధింపుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన ఫార్మసీ విద్యార్థిని నాగంజలి 12రోజులు మృత్యువుతో పోరాడి మృతి చెందడం ఎంతో విచారకరమని వైసీపీ ఉమ్మడి గోదావరి జిల్లాల మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ జమ్మలమడక నాగమణి అన్నారు. నిందితుడు దీపక్ ను వెంటనే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. నిందితుడు అధికార పార్టీ ఎమ్మెల్యే బంధువైనంతమాత్రాన నేరస్తుడు కాకుండా పోడని, నిందితుడిని తక్షణ అరెస్టు చేసి శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, మహిళలు బాలికలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉంటే ప్రజాప్రతినిధులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ నాటకాలు ఆడుతున్నారని ఆమె విమర్శించారు. పెళ్లయిన 12 సంవత్సరాలు తరువాత పుట్టిన బిడ్డ ఒక కామాంధుడి లైంగిక వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుని 12 రోజులు మరణశయ్యపై ఉండి మరణిస్తే ఆ తల్లిదండ్రుల ఆవేదన ఎంత భయంకరంగా ఉంటుందో ఒక తల్లిగా తాను అర్థం చేసుకోగలరని ఆమె అన్నారు. దీనికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. పోలవరం వచ్చిన సీఎం చంద్రబాబు రాజమండ్రి ఆసుపత్రిలో ఉన్న బాధితురాలని పరామర్శించక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆడపిల్లల జోలికి వస్తే తోలు తీస్తానన్న పవన్ కళ్యాణ్ దీనిపై స్పందించకపోవడం విచారకరమనీ అన్నారు. మహిళా హెూం మినిస్టర్ ఇటువంటి చర్యలను ఖండించకపోవడం, ఈ సంఘటనపై స్పందించకపోవడం ఆమె అసమర్థతకు, భాధ్యతారాహి త్యానికి నిదర్శనమని అన్నారు.

రాష్ట్ర అభివృద్ధి సంక్షేమాలపై మాట తప్పిన ప్రభుత్వం కనీసం మహిళలకైనా రక్షణ కల్పించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని హితవు పలికారు. వైసిపి పార్టీ తరఫున బాధిత విద్యార్థిని కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, అధికార ప్రతినిధి శ్యామలతోపాటు మహిళా విభాగం జోనల్ ఇన్చార్జిగా తాను కూడా బాధితురాలిని పరామర్శించడం జరిగిందని, ఈలోపు నాగాంజలి మృతి చెందడం ఎంతో విచారకరమని, దీనికి ప్రభుత్వం బాధ్యత వహించి మృతురాలి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# బోట్ క్లబ్ పార్కును పరిశీలించిన జిల్లా కలెక్టర్





**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం, కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని బోటు క్లబ్ పార్కును జిల్లా కలెక్టర్.. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. బోటుక్లబ్ పార్కు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలను అధికారులను వివరాలను తెలుసుకున్నారు. బోటు క్లబ్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

బోటు క్లబ్ పార్కు ఆధునికరణకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం కాకినాడ పట్టణం మూడో డివిజన్ సురేష్ నగర్ లో కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కన్వర్టబుల్ ఇండోర్ స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పరిశీలించారు. ఇండోర్ స్టేడియాన్ని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట సీపీవో పీ.త్రినాథ్, క్రీడా అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసు కుమార్, కాకినాడ గరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీరు కామేశ్వరరావు, ఈఈ మాచిరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిజిహెచ్ అభివృద్ధిపై ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి

**- పార్లమెంట్ జీరో అవర్‌లో ప్రస్తావన**

**- ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్ష యోజన క్రింద అభివృద్ధి చేయాలని వినతి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు ఆరోగ్య ప్రదాయినిగా పేరుగాంచిన కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జిజిహెచ్) ను అభివృద్ధి చేసేందుకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే పలుమార్లు ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో కలిసి జి.జి.హెచ్. ను సందర్శించి సౌకర్యాలపై ఆరా తీసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తాజాగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శుక్రవారం లోక్‌సభ జీరో అవర్లో కాకినాడ జిజిహెచ్ అభివృద్ధిపై ప్రస్తావించారు. అనేక దశాబ్దాలుగా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రాణదారంగా నిలవడంతో పాటు భవిష్యత్తు తరాలకు వైద్య నిపుణులను అందిస్తున్న రంగరాయ వైద్య కళాశాలకు బోధనా ఆసుపత్రిగా పనిచేస్తుందని తెలిపారు. కాకినాడ జి జి హెచ్ లో గత ఏడాది 8 లక్షల మంది ఔట్ పేషెంట్లకు, 70,000 మంది ఇన్ పేషెంట్లకు చికిత్స అందించడంతోపాటు, 45,000 శాస్త్ర చికిత్సలు, 7 లక్షల ల్యాబ్ పరీక్షలు నిర్వహించిందని గుర్తు చేశారు. అయితే ఆసుపత్రిలో సాధారణ సేవలతో పాటు, కీలకమైన కార్డియాలజీ, అంకాలజీ, న్యూరో సర్జరీ వంటి ప్రత్యేక విభాగాలు ఉన్నప్పటికీ సిబ్బంది కొరత, ఆధునిక పరికరాల కొరత, సరైన వసతులు లేకపోవడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. గతంలో క్యాన్సర్ చికిత్సలో రాష్ట్రంలోనే అగ్రగామిగా పేరుగాంచిన కాకినాడ ఆసుపత్రి నేడు వసతుల లేమితో రోగులకు ఆధునిక వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలానుగుణంగా ఆసుపత్రి అభివృద్ధి చెందకపోవడం, సరైన మౌలిక సౌకర్యాలు లేకపోవడంతో వైద్యులపై ఒత్తిడి పెరిగి తద్వారా రోగులకు, వైద్యులకు మధ్య అవాంతరాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. దీన్ని అధిగమించి, భవిష్యత్తులో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కాకినాడ జి జి హెచ్ ను ప్రధానమంత్రి స్వస్త్య సురక్ష యోజన కింద అభివృద్ధి చేయడంతో పాటు ఆసుపత్రిని సంపూర్ణ క్యాన్సర్ చికిత్స కేంద్రంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు, తద్వారా ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చి పేదలకు మేలు జరుగుతుందన్నారు. కాకినాడ జిజిహెచ్‌లో అన్ని విభాగాలను అభివృద్ధి చేసి, కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు సమగ్ర నివేదికతో త్వరలో వ్యక్తిగతంగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిని కలుస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## లోకేష్‌ను వాళ్ల తల్లిదండ్రులకు అప్పగించిన హెడ్ కానిస్టేబుల్ శ్యామ్



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం శుక్రవారం ఉదయం అన్నవరం రైల్వే స్టేషన్లో చావళ్లు గ్రామం నిడదవోలు మండలంకు చెందిన శివకోటి లోకేష్ (17) లగేజ్ బ్యాగ్‌తో అనుమానస్పదంగా తిరుగుతుండగా ప్లాట్ఫామ్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ శ్యామ్ గ్రహించి జరిగిన విషయం తుని జిఆర్‌పి ఎస్ఐకి తెలియపరచగా తుని ఎస్ఐ జి.శ్రీనివాసరావు విచారణ చేపట్టి, లోకేష్‌ను అతని తల్లిదండ్రులు మందలించగా చదువుకోవడానికి ఇష్టపడక ఇంటి నుండి నగదు, బ్యాగ్‌తో పారిపోయి చిన్నయ్యపాలెం ఊర్లోని చుట్టాలు ఇంటికి వెళ్లగా వారు ఇంటి వద్ద లేకపోవడంతో అన్నవరం రైల్వే స్టేషన్ వచ్చినట్లుగా విచారంలో తెలిసినది. ఎస్ఐ ఉత్తర్వులు ప్రకారం తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అన్నవరం అవుట్ పోస్ట్ హెడ్ కానిస్టేబుల్ మరియు పి సి శశిధర్ వారి తల్లిదండ్రులకు అప్పగించడమైనది. వారు జిఆర్‌పి చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## అల్లిగూడెం క్రికెట్ టోర్నమెంట్‌కు జమాల్ ఖాన్ రూ.10,000 వితరణ



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలంలోని పేగ పంచాయతీ అల్లిగూడెంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న కమిటీ తునికి సత్యం, రఘులకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసిటి ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ శుక్రవారం పదివేల రూపాయలను అందజేశారు ఈ క్రీడలు మండలంలోని అల్లిగూడెం వర్సెస్ నరసింగపేట, తుమ్మల మరియు రేసు టీం, ఏడుగురాళ్లపల్లి, వంకగూడెం, గోరంగుంపు బొడ్డుగూడెం, ఏడుగురాళ్లపల్లి, జగ్గవరం, వేకవారి గూడెం, లగం టీం, కాటుకపల్లి నరసింగ పేట, మద్దిగూడెం సురకుంట గ్రామాల చెందిన క్రికెట్ క్రీడాకారులు పాల్గొంటున్నారని, మొదటి బహుమతి 15 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి ఎనిమిది వేల రూపాయలు గా ప్రకటించారు. తెలుగుదేశం జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మరియు జెకె సిటీ సౌజన్యంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడల్లో పాల్గొనువారు ఎంట్రీ ఫీజు 1300 రూపాయలు చెల్లించాలని, 85004 53280, 630 250 5464 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ నాగబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికై మొట్టమొదటిసారిగా కాకినాడ జిల్లాకు విచ్చేసిన శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు శుక్రవారం సాయంత్రం కాకినాడ పట్టణం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. తొలత జిల్లా కలెక్టర్ దంపతులు, ఎస్పీ బిందు మాధవ్ ఎమ్మెల్సీ నాగబాబుకు స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ నాగబాబు వెంట రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, పిఠాపురం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు ఉన్నారు.

# అనధికార లే అవుట్‌పై కఠిన చర్యలు తీసుకోండి


**– జాయింట్ కలెక్టర్ నిశాంతి**




**అమలాపురం, మేజర్ న్యూస్ :** అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో ఉన్న 14 మండలములలోని 231 గ్రామ పంచాయతీ సెక్రటరీలు అనధికార లే అవుట్ల పై కఠిన చర్యలు తీసుకొవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి ఆదేశించారు. శుక్రవారం ఈదరపల్లి అంబేత్కర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. భవన నిర్మాణ అనుమతులలో పాటించవలసిన నియమ నిబంధనలకు సంబంధించి కార్యదర్సులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ఈ సందర్భముగా వైస్-చైర్ పర్సన్, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ జాయింటు కలక్టర్ నిశాంతి మాట్లాడుతూ అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల లోను ఆన్‌లైన్‌లో మాత్రమె భవన నిర్మాణ అనుమతులు ఇవ్వవలసి ఉంటుందన్నారు. అనుమతులు లేని భవన నిర్మాణములు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి అనుమతులు లేకుండా వేస్తున్న అనధికార లే-అవుట్లు అన్నిటి పైన కఠిన చర్యలు తీసుకొవాలన్నారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, గ్రామాల ప్రణాళికా బద్ధమైన అభివృద్ధికి కృషి చేయాలని పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. ప్రభుత్వ అనుమతి పొందిన లే అవుట్ల ప్లాట్లు కొనుగోలు చేస్తే, సదరు ప్లాట్లలో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పార్కులు ఏర్పాట్లు, మొదలగు అన్ని మౌలిక సదుపాయాలు ఉంటాయన్నారు. లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయడం వలన ప్రజలకు అన్ని సదుపా యాలు అందుబాటులో ఉంటాయని, వారికి మేలు జరుగుతుందని ఆమె అన్నారు. పంచాయితీ సెక్రటరీలకు వారి పరిదిలోలేని భవన నిర్మాణ అనుమతులు, లే-అవుట్ల అనుమతులు ఇవ్వరాదని అలా చేసినవారిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.అమలాపురం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అమలాపురం పట్టణానికి మాస్టర్ ప్లాను ఆమోదించిందన్నారు. పట్టణాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయ డానికి మార్గం సుగమం అయిందన్నారు. అముడాకి రావల్సిన నిధులు అన్నీ చేకూరితే ఆ నిధులను తిరిగి పార్కులు, సుందరీ కరణ పనులు, వాకింగ్ ట్రాక్స్ మొదలగు అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టడానికి వీలు కలుగుతుందని స్వామి నాయుడు అన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి నిబంధనలకు అనుగుణంగా పని చేయాలన్నారు. డిస్ట్రిక్ట్ పంచాయితీ అధికారి డి.శాంత లక్ష్మి మాట్లాడుతూ ప్రతీ పంచాయితీ కార్యదర్శి కచ్చితంగా నిబంధనల ప్రకారం పని చెయ్యాలని, తప్పులు చేసి, క్రమ శిక్షణా చర్యలు తీసుకొనే పని కల్పించవద్దు అని కోరారు.ఈ శిక్షణా కార్యక్రమం అముడా ప్లానింగ్ ఆఫీసర్ సత్యమూర్తి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి 231 పంచాయితీలకు సంబంధించిన పంచాయితీ సెక్రటరీలు, జిల్లా పంచాయతీ అధికారి డి.శాంత లక్ష్మి, ఏవో వి.ఎస్.చిట్టి బాబు, ఎపివో పి.ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మంచి వైద్య సేవలు అందించాలి

**– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**





**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో అన్ని విద్యాలయాల్లో విద్యార్థులకు మంచి వైద్య సేవలు అందించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం సూచించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం వైద్య అధికారులను ఆదేశించారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, ఎడియం అండ్ హెచ్ఓ, ఏజెన్సీ డీఈవో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, సబ్ యూనిట్ అధికారులు, హెల్త్ సూపర్వైజర్లతో శుక్రవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బాలబాలికలకు ఆరోగ్యకరంగా ఉండే విధంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో వ్యాధులు రాకుండా వైద్య సేవలు అందించాలన్నారు. ఏజెన్సీలో మాతృ మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీలో అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఏజెన్సీలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ప్రభుత్వం ఏర్పాటు చేసే పాలు గుడ్లు సకాలంలో అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు అందు బాటులో ఉంచాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే వైద్యాధికారులు సిబ్బంది ప్రతిరోజు సకాలంలో ముఖ హాజరు (ఎఫ్.ఆర్.ఎస్.) వేయాలన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య,ఏజెన్సీ డీఈవోవై.మల్లేశ్వరరావు, సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు రామ తులసి, కృష్ణమోహన్, సిడిపిఓలు సంధ్యారాణి, ప్రసన్న, లక్ష్మి, దేవమణి, మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణ, సత్యనారాయణ, తాత అబ్బాయి దొర, సూరారెడ్డి, వెంకన్న, ముత్యాలరావు, సబ్ యూనిట్ అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# సైనిక విన్యాసాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ మండలం సముద్ర తీరంలోని నేవల్ ఎన్‌క్లేవ్‌కు సంబంధించి ఈ నెల 08 నుంచి 13వ తేదీ వరకూ భారత్, అమెరికా వాయుసేనా దళాలు ఉమ్మడిగా నిర్వహించ నున్న టైగర్ ట్రియంఫ్-2025 సైనిక విన్యాసాల ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భ విన్యాసాలు జరిగే ప్రాంతంలో స్టేట్ హైవే బ్లాకింగ్, బారికేడింగ్, ట్రాఫిక్ మళ్లింపు, క్రౌడ్ నియంత్రణ, సైనిక విన్యాసాలు దృష్యా ప్రవేశ అనుమతి ఉండని నో పబ్లిక్ జోన్ ప్రాంతాలను పరిశీలించి అధికారు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అంతర్జాతీయ సైనిక దళాలభాగస్వామ్యంతో భారత సైన్యం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టైగర్ ట్రియంఫ్-25 కార్యక్రమాన్ని విజయవంతానికి కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా వాయుసేనల సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుంచి 13వ తేదీ వరకూ టైగర్ ట్రియంఫ్-2025 పేరిట ఉమ్మడి సైనిక విన్యాసాలను విశాఖపట్నం, కాకినాడ తీరాలలో నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ఈ నెల 08 నుంచి 13వ తేదీ వరకూ కాకినాడ తీరంలోని నేవల్ ఎన్‌క్లేవ్‌లో యాంఫీబియస్ విన్యాసాలు సముద్రంలోను, ఉపరితలంపైన జరుగుతాయని ఆయన వివరించారు. ఈ సైనిక విన్యాసాలు సక్రమంగా జరిగేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.

సైనిక విన్యాసాలు జరిగే కాంపింగ్ సైట్‌లో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేసిన ప్రదేశాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో ట్రైనీ ఐపీఎస్ సుస్మిత, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, సివిల్-మిలటరీ లైజాన్ అధికారి కమాండర్ వై.కె. కిషోర్, సైనిక అధికారులు టివివి ప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్ రాజేష్, ఎంహెచ్ఓ డా.పృధ్వీ, మత్స్యశాఖ అధికారి వి.కృష్ణా రావు,కెఎస్పిఎల్,ఫైర్,వైద్యఆరోగ్యం,ఇతరశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపత్ కుమార్ సేవలు ఎనలేనివి



**రావులపాలెం, మేజర్ న్యూస్:** రావులపాలెం ఎల్ఐసి కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా తొత్తల సంపత్ కుమార్ అందించిన సేవలు ఎనలేనివని సీనియర్ బ్రాంచి మేనేజర్ ఎమ్.ఎన్.స్వామి, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జగన్మోహనరావులు కొనియాడారు. రావులపాలెం ఎల్ఐసి బ్రాంచి కార్యాలయంలో సుమారు 30 సంవత్సరాలు క్రితం రికార్డు అసిస్టెంట్‌గా జాయిన్ అయిన పనిచేస్తూన్న సంపత్ కుమార్ ఎంక్వయిరీలో విధులు నిర్వహిస్తూ పాలసీ దారులకు, కార్యాలయ సిబ్బందికి, ఏజెంట్లుకు విశేష సేవలు అందించారని అన్నారు. సంపత్ కుమార్ పదోన్నతిపై కాకినాడ మెయిన్ బ్రాంచ్‌కి అసిస్టెంట్‌గా వెళ్ళారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆయనను కార్యాలయ సిబ్బంది, ఏజెంట్లు దుశ్శాలువా కప్పి గ్రామాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో ఎల్ఐసి అసోసియేషన్ అధ్యక్షుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, చింతం శ్రీనివాసరావు, తులా రామారావు, కంచర్ల సాంబమూర్తి, పులిదిండి శ్రీనివాసరావు, కే.నాగరాజు, యలమర్తి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి శుక్రవారం దేవరపల్లికి చెందిన మల్లిపూడి సురేష్, వెంకటలక్ష్మి దంపతులు రూ.73,506లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# పంచాయితీల బలోపేతానికి కృషి

**– డిపిఓ డి.శాంతాలక్ష్మి**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల బలోపేతానికి కృషి చేస్తుందని డిపిఓ డి.శాంతా లక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని బొబ్బర్లంక, పేరవరం, రాజవరం, ఉచ్చిలి గ్రామాల్లో చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త నుండి సంపద కేంద్రాల ద్వారా గ్రామాల్లో ఉన్న చెత్తని తొలగించి వీటి ద్వారా సంపద సృష్టించుకోవచ్చని సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని, పంచాయతీలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఆమె వెంట ఈఓపిఆర్డి చంద్రశేఖర్, కార్యదర్శి శివ రామకృష్ణ, కార్యదర్శులు ఉన్నారు.

# కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయములో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కాపు, బి.సి. మరియు ఇ.డబ్ల్యు.ఎస్. కార్పోరేషన్ ఋణాలకు దరఖా స్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తు దారులకు ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, ఆంధ్రబ్యాంక్, కెనరా బ్యాంక్ మేనేజర్లు సంయుక్తంగా ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల పరిధిలోని 17 గ్రామాల నుంచి 285 మంది వ్యక్తిగత రుణాలు కొరకు దరఖాస్తు చేసుకోగా 195 మంది హాజరైనారని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, మండల పరిషత్ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.